మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

www.ntnews.com
/ntdailyonline

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

శుక్రవారం FRIDAY 23.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 239 ‖ వెల (Price) రూ.6.50

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

చతుర్దశి

శుక్రవారం, సూర్యోదయం: 6-39, సూర్యాస్తమయం: 6-20. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి పగలు 3-33 వరకు. నక్షత్రం: ఆశ్లేష రాత్రి 7-26 వరకు. వర్జ్యం: ఉదయం 6-58 నుంచి ఉదయం 8-45 వరకు. రాహుకాలం: ఉదయం 11-02 నుంచి పగలు 12-29 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-59 నుంచి ఉదయం 9-46 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-52 నుంచి పగలు 1-39 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-38 నుంచి రాత్రి 7-25 వరకు.





అభివృద్ధికి నజరానా

## మిత్తీలా ?

అప్పులుచేసి అభివృద్ధి చేశాం

కాంగ్రెస్ హామీలు ఏమయ్యాయి

బిల్లులు విడుదల చేయండి

లేదంటే 100 మంది చొప్పున లోక్‌సభ బరిలోకి దిగుతాం

సర్పంచ్‌ల సంఘం హెచ్చరిక

› 2

## ఆలయాలపై పన్ను

కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం

బిల్లుకు శాసనసభ ఆమోదం

› 7

## గురుకులాల్లో మళ్లీ బ్యాక్‌లాగ్‌లు ?

రీలిక్విష్మెంట్‌పై తొలగని సందిగ్ధత

› 2

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb CHICKEN
సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

| 12 గుడ్ల రిటైల్ ధర | ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో | డ్రెస్స్‌డ్ స్కిన్‌తో కిలో |
|---|---|---|
| ₹ 73 | 140 | 235 |
| | రిటైల్ లైవ్ బర్డ్ కిలో | స్కిన్‌లెస్ కిలో |
| | 162 | 267 |

Conditions Apply.

## అప్పుల్లో అడుగున.. ఆదాయంలో అగ్రభాగాన!


ఐదేండ్ల తలసరి ఆదాయ వృద్ధిలో టాప్

అదుపులోనే తెలంగాణ రుణ భారం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 'ఫోర్బ్స్ ఇండియా'

కేసీఆర్ ప్రభుత్వ పనితీరుకు సజీవ సాక్ష్యం

మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు






ఇది కేసీఆర్ ప్రభుత్వ పాలనకు గీటురాయి. తెలంగాణ గత పదేండ్లలో సాధించిన ప్రగతిని ఆర్బీఐ వెల్లడించిన అంకెలే వివరిస్తున్నాయి. థ్యాంక్స్ టు కేసీఆర్
- కేటీఆర్

తెలంగాణ అప్పులకుప్పగా మారిందని కాంగ్రెస్, బీజేపీ, సోషల్ మీడియా, యూట్యూబ్ చానళ్లు చేస్తున్న ప్రచారం అబద్ధమని ఫోర్బ్స్ కథనంతో తేటతెల్లమైంది.
-హరీశ్‌రావు

› 3

• తల్లి రాకతో తన్మయత్వం



మేడారంలో గద్దెలపై కొలువుదీరిన వనదేవతలను దర్శించుకొనేందుకు తరలివచ్చిన భక్తజనం

మేడారంలో మహాఘట్టం ఆవిష్కృతమైంది. చిలుకలగుట్ట దిగొచ్చిన సమ్మక్క.. గద్దెను చేరడంతో జన మేడారం పులకించింది. సమ్మక్క రాకకు సంకేతంగా పోలీసులు గాల్లోకి తుపాకీతో కాల్చగా.. భక్తులు కోళ్లు, మేకలు ఎగరేసి తల్లులకు స్వాగతం పలికారు. ఇద్దరు తల్లులు గద్దెలపై కొలువుతీరడంతో వారి దర్శనానికి నలుదిశల నుంచి భక్తకోటి పోటెత్తింది. దారులన్నీ మేడారం వైపే..! మొక్కులన్నీ తల్లుల చెంతకే..!

› 10

# కరెంటు తీస్తే కొలువు పీకేస్తా

## విద్యుత్తు అధికారులు, సిబ్బందికి సీఎం రేవంత్ హెచ్చరిక



సర్కారుకు చెడ్డపేరు తెస్తే సహించబోమని వార్నింగ్

రాష్ట్రంలో ఎక్కడా కరెంటు కోతల్లేవని స్పష్టీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై సస్పెన్షన్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని, ప్రభుత్వం తరఫున ఎక్కడా విద్యుత్తు కోతలు విధించడంలేదని స్పష్టంచేశారు. సచివాలయంలో గురువారం గృహజ్యోతి, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ పథకాలపై సమీక్షకు ముందు విద్యుత్తు కోతల మీద సాగుతున్న ప్రచారంపై అధికారులను ఆయన ప్రశ్నించారు. గత ఏడాదితో పోల్చితే గత రెండు నెలల్లో విద్యుత్తు సరఫరా ఎక్కువగా చేసినట్టు ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ రిజ్వీ సీఎంకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గతంతో పోల్చితే రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పెరిగిందని చెప్పారు. ఇటీవల పలుచోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన › 10వ పేజీలో



## 500 చెల్లిస్తే సిలిండర్

పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేయండి

27 లేదా 29న మరో 2 గ్యారెంటీలకు శ్రీకారం

అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచన

› 10



డీ రవి, కేశవసాయి, రఘుపతిరెడ్డి, సంగు గణేశ్

# గొర్రెల స్కాంలో నలుగురి అరెస్టు

2.10 కోట్ల అక్రమాలున్నట్టు తేల్చిన ఏసీబీ

14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (నమస్తే తెలంగాణ)/నాంపల్లి: గొర్రెల పంపిణీ పథకంలో అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు అసిస్టెంట్ డైరెక్టర్లు, ఒక డిప్యూటీ డైరెక్టర్, ఒక జిల్లా గ్రౌండ్ వాటర్ ఆఫీసర్‌ను గురువారం అరెస్టు చేసినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ కుంభకోణంలో ఇటీవల పశుసంవర్ధకశాఖ అధికారులపై క్రిమినల్ కేసు › 2వ పేజీలో

